ప్రజాశక్తి

మంగళవారం 26 మార్చి 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



రాస్తారోకో నిర్వహిస్తున్న కాలనీ వాసులు

తాగునీటి కోసం రోడ్డెక్కిన ప్రజలు

- ట్రాఫిక్‌కు అంతరాయం
- ఎస్ఐ సూచనలతో ఆందోళన విరమణ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పెద్దదోర్నాల పంచాయతీ పరిధిలోని ఐనముక్కుల ఎస్‌సి కాలనీ మహిళలు, గ్రామస్తులు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఖాళీ బిందెలతో కేజీ రోడ్డుపై బైటాయించారు. దీంతో రహదారికి ఇరువైపుల ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. గ్రామంలోని డీప్ బోర్లు మరమ్మతులకు గురైనట్లు తెలిపారు. కొత్త బోర్లు వేయాలని అధికారులను కోరినా పట్టించుకోలేదని వాపోయారు. ట్యాంకర్ల ద్వారా రోజు మార్చి రోజు సరఫరా చేస్తున్న నీరు ఏమూలకు సరిపోవడం లేదన్నారు. ప్రతి రోజూ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. గ్రామస్తుల ఆందోళన గురించి తెలుసుకున్న ఎస్ఐ అంకమ్మరావు ఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడారు. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తెలిపారు. దీంతో గ్రామస్తులు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి కాలనీ వాసులు పాల్గొన్నారు.

ట్యాంకర్లతో నీటి తడులు

- ఎకరాకు రూ.40 నుంచి రూ.50 వేల ఖర్చు
- విజయవాడ నుంచి కిరాయికి ట్యాంకర్లు
- కొమ్మూరు కాలవలో నీరు లేక బావుల నుంచి కొనుగోలు
- రైతులపై అదనపు భారం



ఇంకొల్లు మండలం పావులూరు వద్ద బావినీటితో నింపుతున్న ట్యాంకర్లు

ప్రజాశక్తి - ఇంకొల్లు

గత డిసెంబర్‌లో వచ్చిన మిచాంగ్ తుఫానుకు ముదురు మిరప, పొగ తోటలు దెబ్బతిన్నాయి. వర్షం తరువాత నాటిన మిరప తోటలు కాపాడు కోవడానికి ఇప్పుడు రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు. పైరు కాపాడు కునేందుకు నానా యాతన పడుతున్నారు. అధిక పెట్టుబడులకు సైతం వెరవకుండా ఖర్చు చేస్తున్నారు.


కొమ్మూరు కాలువ, సాగర్ కాలువ నీరు ఆరు తడులకు సైతం అందడం లేదు. దీంతో అందుబాటులో ఉన్న చెరువులు, కుంటలు, వాగుల్లో నీటిని అధిక ఖర్చు చేసి ఆయిల్ ఇంజన్ల ద్వారా ఒకటికి మూడు చోట్ల మోటార్లతో ఎత్తిపోసుకుని పొలాలకు తరలించి రైతులు నీటి తడులు పెట్టు కుంటున్నారు. ఆ నీరు కూడా అందు బాటులో లేని రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.

లేత మిరప తోటలను కాపాడు కునేందుకు నీటి తడుల కోసం రైతులు మరో అడుగు ముందుకేశారు. అధిక ఖర్చు చేసి విజయవాడ ప్రాంతం నుంచి నీటి ట్యాంకర్లను తెప్పించారు. వాటి ద్వారా అందుబాటులో ఉన్న బావుల నుంచి నీటిని తెచ్చి పంటలు తడుపుతున్నారు. ఎకరాకు రూ.40వేల నుంచి రూ.50వేల వరకూ ఒక్క నీటి తడికే మిర్చి రైతులు ఖర్చు చేస్తున్నారు. కొంచెం ఆశాజనకంగా ఉన్న లేతమిరపకు కొంత మంది రైతులు ట్యాంకర్ల ద్వారా నీరు పెడుతున్నారు. కారంచేడు మండలంలోని కేశవరప్పాడు, జరుబులవారి పాలెం తదితర గ్రామాలు, నాగులుప్పలపాడు మండలంలోని తిమ్మసముద్రం, చిన్నగంజాం మండలంలోని సంతరావూరు, గొనసపూడి తదితర గ్రామాల్లో నీటి తడుల కోసం ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. ఇందుకు ఎకరాకు దూరాన్ని, ప్రాంతాన్ని బట్టి రూ.40వేల నుంచి రూ.50వేల వరకూ ఖర్చు అవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ఇంకొల్లు మండలంలోని పావులూరు, నాగళ్ళ, మార్టూరు మండలంలోని ద్రోణాదుల, బొబ్బేపల్లి గ్రామాల్లో బావులు, బోర్లు అందు బాటులో ఉండటం వల్ల టంకర్లను అక్కడకు తీసుకెళ్లి నీటిని కొనుగోలు చేసి ఆయిల్ ఇంజన్ల ద్వారా ట్యాంకర్లకు నింపి ఆయా ప్రాంతాల్లో రైతులు తరలిస్తున్నారు. ఎకరాకు ▶ 2లో

బటన్ నొక్కినా...

ఖాతాల్లో జమకాని నగదు

- మొత్తం ఫీజు కడితేనే పరీక్ష ఫీజు చెల్లించాలని మెలిక
- విద్యార్థులకు నోటీసులు



CIRCULAR

Sub: - Final year student's Fee Dues for the year 2023-24 – Clearance of dues on or before 25.03.2024 - Regarding

......

Students of 4th B. Tech. and 3rd Diploma courses are hereby informed that, they should pay their dues in terms of Tuition Fee, JNTU Fee, Transportation Fee, Hostel Fee and Project fee on or before **25.03.2024** in the Account's office.

Those who fail to clear their dues within the stipulated time; they should not allow for applying Project or Internship examination.

Note: These students have to clear their previous dues also within above mentioned time.

N.V.S.R. [signature]

PRINCIPAL

ఓ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు పంపిన నోటీసు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం విద్యా దీవెన, వసతి దీవెన నగదు విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినా, చేయకపోయినా తమకు సంబంధం లేదని మొత్తం ఫీజు కడితేనే చివరి సంవత్సరం పరీక్ష ఫీజు కట్టించుకుంటామని ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు నోటీసులు జారీ చేస్తున్నాయి. దీంతో బ్యాక్‌లాగ్‌లో ఉన్న విద్యార్థులు ఒక విద్యా సంవత్సరం కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2023–24 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ కళాశాలకు చెల్లించాల్సిన ప్రభుత్వ ఫీజు ఇంతవరకూ ఒక విడత కూడా విద్యార్థుల ఖాతాల్లో జమ కాలేదు. చివరి సంవత్సరం మిగిలిన సబ్జెక్టు ఉన్న విద్యార్థులు పరీక్షలు రాసేందుకు కళాశాలలకు వెళ్లి పరీక్ష ఫీజ్ చెల్లిస్తామంటే కళాశాల యాజమాన్యం ఒప్పుకోవడం లేదని తెలిసింది. ప్రభుత్వం నుంచి కాలేజీలకు రావాల్సిన ఫీజు బకాయిలతో తమకు సంబంధం లేదని, ముందు కట్టి తరువాతే పరీక్ష ఫీజు కట్టాలని, లేకపోతే కట్టించు కోమని చెబుతున్నట్లు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏంచేయాలో అర్థం కాక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. చివరి సంవత్సరంలో ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం నుంచి సుమారు రూ. 40 వేల వరకు ఫీజు రావాల్సి ఉంది. అవి రాకపోవడంతో పరీక్ష ఫీజు కట్టించుకోవడం లేదని విద్యార్థులు చెబుతున్నారు. పరీక్ష ఫీజు విషయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు సిండికేట్‌గా ఏర్పడ్డారు. ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించిన చెల్లించకపోయినా తమకు సంబంధం లేదని, కళాశాల ఫీజు చెల్లించిన తర్వాతే పరీక్ష ఫీజు చెల్లించాలని సర్క్యూలర్ జారీ చేసినట్లు తెలుస్తుంది. యాజమాన్యం చెప్పినట్లుగానే ఫీజు చెల్లించాలని కళాశాలల ప్రిన్సిపల్స్ చెబుతున్నారు. దీనిపై సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి చివరి సంవత్సరం పరీక్షలు రాసే వారి పరీక్ష ఫీజు కట్టించుకొనేలా కళాశాలలకు తగిన ఆదేశాలిచ్చి తమను ఆదుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

తెలుగు దేశం పార్టీ

ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి ఎంపికపై స్పష్టత వచ్చింది. ఇటీవల ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి టిడిపి తీర్థం పుచ్చుకున్న నేపథ్యంలో ఆయననే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా పోటీలో దించాలని చంద్రబాబు నాయుడు భావిస్తున్నట్లు తెలిసింది. గతంలో మాగుంట తనయుడు మాగుంట రాఘవ రెడ్డి పోటీ చేస్తారని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే చంద్రబాబు నాయుడు ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని పోటీలో దించాలని భావించటంతో అభ్యర్థి ఎంపిక దాదాపు ఖరారైంది. ఒంగోలు పార్లమెంట్ పరిధిలో సీనియర్ ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు భావించటంతో సార్వత్రిక ఎన్నికలలో ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి పోటీ చేయనున్నారు. సార్వత్రిక ఎన్నికలలో టిడిపి తరపున సీనియర్ పార్లమెంట్ సభ్యులు ఉంటే రాష్ట్ర అభివద్ధిని దష్టిలో పెట్టుకొని కేంద్రం నుంచి నిధులు రాబట్టడడంతో పాటు కేంద్ర పదకాలు రాష్ట్రంలో సమర్ధవంతంగా నిర్వహిస్తారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయ



పడినట్లు తెలిసింది.

ఒంగోలు పార్లమెంట్ అభివృద్ధికి కృషి
మాగుంట రాఘవ రెడ్డి

ఒంగోలు పార్లమెంట్‌ను వినూత్నంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు, టిడిపి నాయకులు మాగుంట రాఘవ రెడ్డి తెలిపారు. ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా తమ తండి ఎంపీ మాగుటం శ్రీనివాసులు రెడ్డి పోటీ చేయనుండటంతో టిడిపి, బిజెపి, జనసేన పార్టీల శ్రేణులు, ప్రజలు, మాగుంట, అభిమానులు ఆయన విజయానికి కషి చేయాలని కోరారు. ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజా సేవలో మాగుంట కుటుంబం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలియజేశారు.

ట్యాంకర్లతో నీటి తడులు

(మొదటిపేజీ తరువాయి)

15నుంచి 20 బ్యాంకర్ల నీరు అవసరమవుతుందని రైతులు చెబుతున్నారు. బావి ఉన్న రైతుకు ఒక్కో ట్యాంకర్‌కు నీటి ఖర్చే రూ.700 చెల్లిస్తున్నారు. ఈ లెక్కన 15 నుంచి 20 ట్యాంకర్ల నీటికి రూ.10వేల నుంచి రూ.14వేల ఖర్చు అవుతుంది. పావులూరు నుంచి ట్యాంకర్‌కు బాడుగ రూ.2వేలు తీసుకుంటున్నారు. ఈ లెక్కన టాంకర్ బాడుగే ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40వేలు అవుతోంది. నీటి కొనుగోలు, ట్యాంకర్ బాడుగ కలిపి ఎకరాకు ట్యాంకర్ల ద్వారా నీటి తడికి దూరాన్ని బట్టి రూ.40 వేల నుంచి రూ.50వేల వరకూ అవుతుంది.

మిరపను వదలని తెగుళ్లు

ఒక రకంగా ఉన్న తోటలకు ఎంత ఖర్చు పెట్టి నీరు పెట్టినా ఎర్ర నల్లి దోమ, పేను బంక, బూడిద తెగుళ్లు మాత్రం వదలటం లేదు. అధిక ఖర్చులు చేసి రైతులు తెగులు మందులు, సస్యరక్షణ మందులు విని యోగించిన కొందరి పొలాలు నీటి తడి పెట్టాకా వారంలోపే నల్లి బెడద, తెగుళ్ల బెడద సోకి రంగు మారిపోతున్నాయి. ఎంతో ఆశతో సాగు చేసిన మిరప రైతులు నిరాశ చెందుతున్నారు. అవసరమైన తెగుళ్ల మందుల దుకాణందారులు అధిక ధరలకు అమ్ముతున్నారు. ఎక్స్ బోనస్ అనే ముందు ఒకటికి నాలుగు, ఐదు విడతలు వినియోగించిన వారికి గతంలో ఫలితం కనిపించింది. ఈ ఏడాది అమందు అంతగా పని చేయటం లేదని రైతులు చెబుతున్నారు. గతేడాది ఆ మందు అసలు ఖరీదు రూ.18 వందలు అయినప్పటికీ రైతుల అవసరాన్ని ఆసరా చేసుకుని పురుగు ముందు దుకాణాల నిర్వహకులు రూ.23 వందల నుంచి రూ.3 వేల వరకూ అమ్మారు. ఈ ఏడాది ఆ మందు కంపెనీలు విరివిగా తయారు చేసి మార్కెట్లో ఉంచటం వలన ధర నియంత్రణలో ఉంది. గతేడాది మాదిరి ఈ ఏడాది ఆ మందు నల్లికి పనిచేయడం లేదని రైతుల వాపోతున్నారు. ఈ ఏడాది మరికొన్ని మందుల పేర్లు చెప్పి బ్లాక్‌లో అమ్మారు. ఏది ఏమైనాప్పటికీ చివరికి ఈ ఏడాది కూడా మిరప రైతులకు కష్టాలు, నష్టాలు తప్పేలా లేవు.

ఘనంగా బొడ్డురాయి వేడుకలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండల కేంద్రమైన సంతనూతలపాడులో బొడ్డు రాయి ప్రతిష్ట జరిగి 41 రోజులు పూర్తయిన సందర్భంగా మండల పూజా వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు కే వెంకట పిచ్చయ్యశాస్త్రి, అచ్యుత్ శర్మ బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, గవిటిరాళ్ల పూజలు, హోమాలు, వాస్తు పూజ తదితర పూజా కార్యక్రమాలను నిరూపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నాయకుడు ముక్కు ప్రసాదు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కొండపి: మండుతున్న ఎండలకు రోడ్డు మీద పోయే బాటసారులకు, వాహనదారులకు తప్పిక తీర్చేందుకు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. సోమవారం నాడు మండలంలోని కొండపి పంచాయతీలోని ముక్కోడిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ముక్కు ప్రసాదు ముక్కోడిపాలెం ఆర్‌అండ్‌బి రోడ్డు పక్కన నాగార్పమ్మతల్లి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రసాదు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పెద్దారవీడు: పెద్దారవీడు మండలంలోని గుండంచర్ల-మాగుటూరు గ్రామాల మధ్య వెలసిన శ్రీవేనూతల కాటంరాజు దేవస్థానంలో ఆదివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పల్లెబోయిన వెంకటరాజుయాదవ్‌ను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

వైసిపితోనే అభివృద్ధి: బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

2024 ఎన్నికల్లో వైసీపీకి పట్టం కడితేనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైసిపి దర్శి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం దర్శి నగర పంచాయతీలోని చింతలపాలెంలో మన ఊరికి మన శివన్న కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరిగారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు ముఖ్యమంత్రి చేసిన పథకాలన్నీ ఒక వరం అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పూలు జల్లుతూ హారతులు బట్టి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సోమ దుర్గారెడ్డి, మాజీ సర్పంచి చంద్రగిరి గురవారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు హరీష్, నాయకులు కర్ణ భాస్కర్‌రెడ్డి, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు. అంతకుముందు కురిచేడు రోడ్డులోని కెఎస్‌ఆర్ వెంచర్‌లో రంజాన్ పండుగ సందర్భంగా కరీముల్లా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు.

116 పొగాకు బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి సోమవారం కందులూరు గ్రామ రైతులు వేలం కేంద్రానికి 915 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 799 బేళ్లు కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 116 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.232 పలుకగా అత్యల్ప ధర రూ.220 పలికింది. సరాసరి కిలో ధర 228.70 రూపాయలు పలికింది. వేలంలో 20 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం సరాసరి ధర కిలో రూ.229.32 పలికిందని వేలం నిర్వహణాదికారి జి సునీల్‌కుమార్ తెలిపారు. వేలం కేంద్రానికి ఎన్‌ఎన్ కండ్రిక, పెట్లూరు, వర్దినేనిపాలెం, జగ్గరాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులు 783 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 697 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 86 బేళ్లు వివిధ కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. అత్యధిక ధర కిలో రూ.231, అత్యల్ప ధర కిలో రూ.220, సరాసరి ధర కిలో రూ.229.32 పలికిందని అన్నారు.



చిన్నారుల హోలీ నృత్యం

ఉత్సాహంగా హోలీ

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని ప్రతి గ్రామంలో ఉండే విద్యార్థులు, చిన్నారులు కలిసి హోలీ పండుగను సంబంరంగా జరుపుకున్నారు. కె ఉప్పలపాడు గ్రామంలో చిన్నారుల హోలీ పండుగలో పాల్గొని కేరింతలు కొట్టారు.

అభివృద్ధి చేస్తా.. ఆదరించండి

టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పూణే, ముంబయిలలో జరిగిన ఆత్మీయ సమావేశాలకు హాజరు

ప్రజాశక్తి-కనిగిరి

వెనుకబడిన కనిగిరి అభివృద్ధికి కృషి చేస్తానని, ఆదరించి గెలిపించాలని కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. ఆదివారం రాత్రి పూనాలో, సోమవారం రాత్రి ముంబైలో కనిగిరి ప్రాంతం వాసులతో జరిగిన ఆత్మీయ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. కనిగిరి నియోజకవర్గంలో వలసలు లేకుండా ఉండేందుకు, పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నిమ్జ ఏర్పాటుకు కృషి చేసి పారిశ్రామికంగా అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు జరిగితే లక్షల మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ట్రిపుల్ ఐటీ పూర్తి అయినా కూడా ఎంతో మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు. కనిగిరి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శ్యామల కాశిరెడ్డి, మాదిరెడ్డి కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్

వాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు: తాటిపర్తి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వాలంటీర్లపై టిడిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వారు సమాజ సేవకులుగా పని చేస్తున్నారనివైసిపి యర్ర గొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం యర్రగొండపాలెంలోని వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను చేరవేస్తున్నారని తెలిపారు. ఇది ఓర్చుకోలేని చంద్రబాబు అండ్ పవన్ బ్యాచ్ వాలంటీర్లపై ప్రతిపక్ష పార్టీలను అడ్డుపెట్టుకొని నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిస్వార్థంగా సేవలందిస్తున్న వాలంటీలను ఆది నుంచి ప్రతిపక్ష నాయకులు తిట్టిపోస్తున్నారని విమర్శించారు. ప్రతి నెల ఒకటో తేదీనే వాలంటీర్లు ప్రతి అవ్వా తాత ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి సంక్షేమ పథకం దళారుల ప్రమేయం లేకుండా అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఓటమి భయంతోనే లేనిపోని ఆరోపణలు చేస్తూ వారిని బాధపెడుతున్నారని అన్నారు. నీచ రాజకీయాలకు పాల్పడుతున్న ప్రతిపక్ష నాయకులపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇది ఎన్నికల నిబంధన నియమావళి ఉల్లంఘించినట్లు కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసిలు చేదురి విజయభాస్కర్, రామావత్ వాగ్య నాయక్, సర్పంచ్ అరుణ బాయి, కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, మైనార్టీ నాయకులు జబివుల్లా, కన్వీనర్ సింగారెడ్డి పోలిరెడ్డి, మోర్తాల సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు సింగా ప్రసాద్, వైసీపీ మహిళా నాయకురాలు సరళ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు బోర్డు ఆవరణలో స్వచ్ఛ భారత్

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నాడు స్వచ్ఛ భారత్-3 అనే కార్యక్రమం చేపట్టినట్లు వేలం నిర్వహణాధికారి జి సునీల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బోర్డు ప్రాంగణంలో ఉన్న పాత ఆఫీసు ఫైల్సు, రికార్డు రూమ్, ప్రాంగణంలో ఉన్న చెత్తా చెదారాన్ని ఏరి వేశారు. ఆఫీసులో ఉన్న అన్ని రూములను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.



పొగాకు బోర్డు ఆవరణను శుభ్రం చేస్తున్న సిబ్బంది



పూనాలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర

వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

ప్రజాశక్తి-కొండపి

మే నెలలో జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోమవారం మండలంలోని కె ఉప్పలపాడు వద్ద కొండపి పోలీసు సిబ్బంది బస్సులు, కార్లు, మోటారు వాహనాలను ఆపి వాహనాల్లో వెళ్లే ప్రయాణికులను వారి వద్ద ఉన్న బ్యాగులు, సంచులు తనిఖీలు చేశారు. డబ్బులకు, మందుకు దాసోహం కాకుండా ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

పెరిగిన ధరలతో 'గోరుముద్ద' భారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నాసిరకం భోజనం మాకొద్దంటూ పలు ప్రాంతాల్లో పాఠశాల విద్యార్థులు రోడ్కెక్కుతున్న ఉదంతాలు వెలుగు చూస్తున్నాయి. నాణ్యమైన భోజనం పెట్టాలని మాకూ ఉంటుంది కానీ ఏం చేయగలం నెలవారీ వేతనం రూ.10 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి మరిచి పోయారు. ఇచ్చేది రూ.మూడు వేలే.. వాటిలోనూ కోతలు విధిస్తున్నారు. సరిగా ఇవ్వడం లేదు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గ్యాస్ బండ సరఫరా చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ తర్వాత ఆ మాటే ఎత్తడం లేదు. అయినా ఉన్నంతలో బాగానే భోజనం పెడుతున్నామని పథక నిర్వాహకులు అంటున్నారు. గోరుముద్దపై ధరల భారం రోజు రోజుకూ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బడుల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం గురించి చర్చించుకుంటే..

మెనూ మార్చుచేసి..

వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక మధ్యాహ్న భోజన పథకాన్ని జగనన్న గోరుముద్దగా నామకరణం చేశారు. నాణ్యమైన సరుకులతో విద్యార్థులంతా బడిలోనే భోజనం చేసేలా రుచికరంగా పదార్థాలు పెడతామన్నారు. మెనూ కూడా మార్చారు. విద్యార్థులు ఇష్టంగా తినే బిర్యాని, పులిహోర, కిచిడి తదితరాలను అందులో చేర్చారు. పథకం అమలును ఉపాధ్యాయులు పర్యవేక్షించడంతో పాటు వండి వడ్డిస్తున్న పదార్థాల రుచి ఎలా ఉందో సంబంధిత యాప్‌లో ఏ రోజుకారోజు నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చారు.

ధరల పెంపు విస్మరించి..

జిల్లాలో ప్రభుత్వ, గురుకుల, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలలు మొత్తం 2,172 ఉన్నాయి. ఇందులో 1 నుంచి 5వ తరగతి వరకు 1,723, 1వ తరగతి



మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థినులు

నుంచి 7వ తరగతి వరకూ 197, 1వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు 5, 3 నుంచి 10వ తరగతి వరకు 153, 6 నుంచి 10వ తరగతి వరకూ 34 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో బాలికలు 84,622 మంది, బాలురు 81,181 మంది కలిపి మొత్తం 1,65,808 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. ఇందులో నిత్యం 85 శాతం మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందుతోంది. 2019లో మెనూలో మార్పులు చేసిన ప్రభుత్వం ధరల పెంపుపై దృష్టి పెట్టలేదు. ఈ భారాన్ని పథకం నిర్వాహకులు మోయాల్సి వస్తోంది. ముఖ్యంగా వంట నూనె ధర ఏడాది రెండేళ్ల కిందట లీటరు రూ.90 ఉంటే ప్రస్తుతం రూ.120, గ్యాస్ బండ రూ.950కి పెరిగింది. ఉప్పు, పప్పులు కూడా అందని ధరల్లో ఉంటున్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి రూ.5.58, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రూ.8.57 చొప్పున చెల్లిస్తున్నారు. వీటిని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు రూ.8, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు రూ.10కి పెంచితే తప్ప పథకం నిర్వహణ సక్రమంగా సాగదని పలువురు అంటున్నారు.

ధరల పెరుగుదల శాపంగా మారింది

ధరల పెరుగుదల శాపంగా మారిందని మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు వాపోతున్నారు. 'అప్పులు చేసి మరీ సరుకులు కొనుగోలు చేస్తున్నాం. పోనీ నిధులైనా వెంటనే ఇస్తారా అంటే అవీ ఇవ్వడం లేదు. మాకు మూడు నెలల బకాయిలు రావాల్సి ఉంది. జీతాలు కూడా తీసుకోకుండా వచ్చిన డబ్బులు వచ్చినట్లుగానే ఖర్చులు పెట్టేస్తున్నాం. అధికారులు తగు విధంగా స్పందించి ప్రతి విద్యార్థికి ఇచ్చే డబ్బులు పెంచితే మాకు కొంత ఉపశమనంగా ఉంటుంది.' అని ఓ మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు పేర్కొన్నారు.

నాణ్యతలో రాజీ లేదు

పి ఆంజనేయులు, ఎంఈఓ, యర్రగొండపాలెం



మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో ధరలకు అనుగుణంగా విద్యార్థులకు ఇచ్చేది కూడా సవరిస్తూనే ఉన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినా విద్యార్థులకు వండి వడ్డించే ఆహారం నాణ్యతలో నిర్వాహకులు రాజీ పడడం కుదరదు. బకాయిలు ఏవైనా రావాల్సి ఉంటే ఆ విషయంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారు.



ప్రచారంలో పాల్గొన్న దద్దాల నారాయణ యాదవ్

ఇంటింటి ప్రచారంలో 'దద్దాల'

ప్రజాశక్తి-పామూరు

వైసిపి కనిగిరి నియోజకవర్గం అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం పామూరు పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తనను ఆదరించి గెలిపించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు కే రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, కిరణ్ షేక్ చాంద్ బాషా, గట్ల భాస్కర్‌రెడ్డి, అబ్దుల్, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10 క్వింటాళ్ల మిర్చి మాయం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

కోత కోసి కుప్పలేసి పొలంలో ఆరబెట్టిన పది క్వింటాళ్ల మిర్చిని గుట్టు చప్పుడు కాకుండా దొంగలు మాయం చేసిన సంఘటన పుల్లలచెరువులో చోటు చేసుకుంది. అసలే వర్షాభావం, రైతులు పండించిన పంట దిగుబడి తక్కువ కావడంతో అప్పులు తీరవేమో అన్న భయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్న రైతులు మిరపతోటలను కన్న బిడ్డలను పెంచినట్లు పెంచుకొని ఆరుగాలం శ్రమించిన ఫలితం లేకుండా పోయింది. పుల్లలచెరువు గ్రామంలో ఈశాన్య భాగంలో కుమ్మరోడు తోటలో పుల్లలచెరువు గ్రామ రైతు బోట్లగుంట్ల కృష్ణమూర్తి రెండు ఎకరాల మిర్చి సాగు చేశాడు. మొదటికోత అమ్ముకొని వచ్చారు. రెండో కోత కోసి కళ్లంలో ఆరబెట్టి సోమవారం లోడు చేయటానికి కూలీలను మాట్లాడుకొని ఉదయం నాలుగు గంటలకు పొలం పోయి చూడగా కాయలు మాయం అయ్యాయని రైతు కన్నీరు మున్నీరయ్యాడు. గ్రామంలో దొంగతనం జరగటం ఇదే మొదటిసారి అని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రభుదాస్

ప్రజాశక్తి-వెలిగండ్ల



తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి బహుజన సమాజ్ పార్టీ కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరు ఖరారు చేసినట్లు బహుజన సమాజ్ పార్టీ కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ తెలిపారు. తనపై నమ్మకముంచి తనను బహుజన సమాజ్ పార్టీ కనిగిరి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతికి, రాష్ట్ర కమిటీకి డాక్టర్ ప్రభుదాస్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, కనిగిరి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని డాక్టర్ తాతపూడి ప్రభుదాస్ తెలిపారు.

ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-కంభం రూరల్

గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల జోరు కొనసాగుతూనే ఉంది. టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలోని కంభం జడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, కొత్తపల్లి శ్రీను, అర్ధవీడు ఎంపీపీ మేడూరి వెంకట్రావ్, తురిమెళ్ల సర్పంచ్ మాదా సుభద్ర, మాదా నాగేశ్వరరావు, మాగుటూరు సర్పంచ్ కేతావత్ ఈశ్వరిబాయి, జయరాం నాయక్, సాగర్, కందులాపురం మాజీ ఎంపీటీసీ కటికల భాస్కర్, ఆర్యవైశ్య నాయకులు బిజ్జాల కిషోర్‌లు వారి అనుచరులు 500 కుటుంబాలతో సహా వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన నాయకులు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం హయాంలో అశోక్‌రెడ్డి కృషితోనే జరిగిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో గిద్దలూరులో అశోక్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని అన్నారు.





కంభం మండలంలో అశోక్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన నాయకులు, కార్యకర్తలు, అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కండువా కప్పుకున్న చోళవీడు ప్రజా ప్రతినిధులు, నాయకులు

ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గజ్జ అంకయ్య గౌడ్, తడవ వెంకటేశ్వర్లు, గుర్రం శ్రీరాములు, జి నారాయణ, పత్తి పాండు, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రాచర్ల: రాచర్ల మండలం చోళవీడు పంచాయతీకి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బత్తిని లలిత కుమారి, మాజీ సర్పంచ్ బత్తిని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గుడిమెట్ట రంగనాయకులు, విద్యా కమిటీ చైర్మన్ గుడిమెట్ట రంగయ్య, ముగ్గురు వార్డు మెంబర్లు, వంద మంది కాపు కుటుంబాలు వైసిపిని వీడి గిద్దలూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ కాపుల సంక్షేమం తెలుగుదేశంతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో అశోక్‌రెడ్డి విజయం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు కటికె యోగానంద్, నాయకులు పాల్గొన్నారు.



రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్న అధికారులు

756 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-త్రిపురాంతకం



త్రిపురాంతకం మండలంలోని రాజుపాలెం గ్రామంలో సుబ్రమణ్యేశ్వర రైస్ మిల్లుపై సోమవారం విజిలెన్స్ అధికారులు దాడులు చేశారు. అక్రమంగా నిల్వ చేసిన 756 బస్తాలు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై 6ఏ కేసును నమోదు చేశారు. రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు స్వాదీనం చేశారు. ఈ దాడులలో విజిలెన్స్ అధికారి జితేంద్ర, త్రిపురాంతకం డిప్యూటీ తహశీల్దారు భ్రమరాంబ, రెవెన్యూ సిబ్బంది ఖాసింవలి తదితరులు పాల్గొన్నారు.



విచారణ నిర్వహిస్తున్న డిఎస్పీ

ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసుపై విచారణ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలం ఎండూరివారిపాలెం గ్రామానికి చెందిన యామర్తి త్రిపురాంజనేయులు అనే దళితున్ని ఆ గ్రామానికి చెందిన పెత్తందారులు కులం పేరుతో దూషించి దాడి చేయడంతో ఈ నెల 20వ తేదీన త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌లో బాధితుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాచిబోయిన చిన్న పేరయ్య, తోట గోవర్ధన్ అను వారిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసును నమోదు చేశారు. అందులో భాగంగా కేసు విచారణ నిమిత్తం దర్శి డిఎస్పీ అశోక్‌వర్ధన్ ఎండూరివారిపాలెం చేసుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుడు యామర్తి త్రిపురాంజనేయులును విచారించారు. అలాగే చుట్టుపక్కల వారిని కూడా విచారించారు. ఇలాంటి చర్యలు పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలువకు అడ్డు వేసిన మట్టిని కూడా పంచాయతీ అధికారులతో మాట్లాడి తీయిస్తామన్నారు. ఆయన వెంట సీఐ సూరేపల్లి సుబ్బారావు, ఎస్ఐ వూసా సాంబశివయ్య ఉన్నారు.



మృతి చెందిన గొర్రె

విద్యుత్‌షాక్‌తో గొర్రె మృతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: విద్యుత్‌షాక్‌కు గురై ఒక గొర్రె మృతి చెందిన సంఘటన యర్రగొండపాలెం పట్టణంలోని ఇజ్రాయేలుపేటలో సోమవారం జరిగింది. ఇజ్రాయేలుపేటలోని పంచాయతీ డీప్‌బోరుకు ఉన్న విద్యుత్ తీగలు తెగి ఉన్నాయి. అటుగా వెళ్లిన గొర్రెకు విద్యుత్ షాక్ తగిలింది. దీంతో గొర్రె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ప్రాంతంలో ఎక్కువగా చిన్నారులు కూడా ఆటలాడుకుంటారు. పొరపాటున చిన్నారులకు తగిలితే పెద్ద ప్రమాదమే జరిగేది. ఈ విషయంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇజ్రాయేలుపేట వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



గంగవరంలో చేతిరాతపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

చేతిరాతపై శిక్షణ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఆదర్శ దంపతులు, అమరజీవులు మంచాల రంగమ్మ, వెంకట్రామయ్య దపంతులు, డాక్టర్ విజయలక్ష్మి జ్ఞాపకార్ధం మండలంలోని గంగవరంలో గత రెండు రోజులుగా నిర్వహించిన తెలుగు చేతిరాత ఉచిత శిక్షణకు మంచి స్పందన లభించింది. గంగవరం బాలల విద్యా, వైజ్ఞానిక వేదిక ఆధ్వర్యంలో జరిగిన శిక్షణకు ఒంగోలు పివిఆర్ అకాడమీ ఆఫ్ హ్యాండ్ రైటింగ్ శిక్షకులు మల్లిఖార్జునరావు విద్యార్ధులకు తెలుగుపై అవగాహన కల్పిస్తూ అక్షరాలు అందంగా ఎలా రాయాలో విపులంగా వివరించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యార్ధులకు శిక్షణ నిర్వహించారు. తొలిరోజు 65మంది, రెండో రోజు 50మంది శిక్షణకు హాజరయ్యారు. రెండు రోజుల పాటు జరిగిన శిక్షణలో విద్యార్ధులకు భోజనంతో పాటు చేశారు. సామాజిక గీతాలు నేర్పించారు. కార్యక్రమంలో వేదిక కన్వీనర్ ఆత్మకూరి వెంకటసుబ్బారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కరి కమలేశ్వరరావు, హెచ్ఎం సమత, తెలుగు పండిట్ రాధా, రైతు సంఘం నాయకులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు, రాంబాబు, కరి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.



రత్నబాబును సన్మానిస్తున్న ఫార్మసిస్టులు

ఫార్మసీ ఆఫీసర్ల సమావేశం

ప్రజాశక్తి - కొల్లూరు

విజయవాడలోని సిఐటియు కృష్ణ జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ ఆదివారం నిర్వహించారు. గత 23ఏళ్ల నుండి కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం చేస్తూ రెగ్యులర్ అవుటకు కృషిచేసిన కాంట్రాక్ట్ ఫార్మాసిటీ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొలకలూరు రత్నబాబు, రాష్ట్ర నాయకులు షేక్ జై నాభి, దావులూరి విజయ్‌ని రాష్ట్ర నాయకులు, రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ఫార్మసీ ఆఫీసర్స్ అధ్యక్షులు సన్మానం చేశారు. కార్యక్రమంలో యాక్ట్ చైర్మన్, ఎస్సీ, ఎస్టీ ఆఫీసర్స్ కోఆర్డినేటర్ ఆళ్లమూడి ప్రభాకరరావు, కొల్లూరు పీహెచ్‌సి ఆఫీసర్ గాదెలవర్తి రాణీరత్నప్రభ పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ఆనందబాబు

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక భ్రమరాంబ మల్లేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. సోమవారం జరిగిన ఉత్సవంలో మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు దేవస్థానంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఆయన వెంట టిడిపి అధికారం ప్రతినిధి కనకాల మధుసూదన్ ప్రసాద్, బీసీ సెల్ నియోజకవర్గ నాయకులు బట్టు మల్లికార్జునరావు, నాయకులు వీరయ్య, మాచర్ల నాగరాజు, దీపాల ప్రసాద్, వామనపల్లి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు మణిలాల్

ప్రజాశక్తి - చెరుకుపల్లి

అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మనిలాల్ విజ్ఞప్తి చేశారు. అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల సమావేశం సోమవారం నిర్వహించారు. స్థానిక గుళ్ళపల్లి శ్రీ నూకాలమ్మ ఆలయ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మానిలాల్, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ అంగన్‌వాడీల సమస్యలపై మాట్లాడారు. అంగన్‌వాడి వర్కర్ల రోజువారి సమస్యల పట్ల ఐసిడిఎస్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, సాంకేతిక కారణాల వలన తరచుగా సర్వర్ల ప్రాబ్లంతో రోజువారి నమోదు సక్రమంగా జరగకపోవడంతో వచ్చే ఇబ్బందులను అధికారులు తొలగించాలని కోరారు. సమ్మె జరిగిన 42రోజుల వేతనాన్ని అంగన్‌వాడీ వర్కర్ల అకౌంట్లో జమ చేయాలని కోరారు. వేసవి తీవ్రత దృష్ట్యా అంగన్‌వాడి సెంటర్లను మధ్యాహ్నం వరకు మాత్రమే నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వేసవి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పలపట్ల అధ్యక్షురాలు వై మేరీమణి, చెరుకుపల్లి నాయకులు అరుణ, విజయలక్ష్మి, మల్లేశ్వరి, శిరీష, మంగాదేవి, సంతోష్ కుమారి, చైతన్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు మణిలాల్

'ఏలూరి' సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార వైసిపిలో చక్రం తిప్పిన ద్వితీయశ్రేణి నాయకులు టిడిపిలో చేరేందుకు వరుస కడుతున్నారు. ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో వైసిపి ఇంచార్జిలుగా కొంత కాలం పనిచేసిన రావి రామనాథం బాబు, చీరాల మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణ మోహన్ వరకు వైసిపిలో కీలక నాయకులుగా ఉన్న మార్టూరుకి చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు టిడిపిలో చేరడం విశేషం. చీరాల వైసిపి టిక్కెట్ ఆశించిన ఆమంచి కృష్ణ మోహన్ ఇటీవల పర్చూరు ఇంచార్జి బాధ్యతల నుండి ప్రక్కకు తప్పుకోవడంతో సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి టిడిపి ఎమ్మెల్లే ఏలూరి సాంబశివరావును దీటుగా ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న నాయకుడి కోసం గాలించి ఆఖరికి చీరాలకు చెందిన యడం బాలాజీని విదేశాల నుండి రప్పించి పర్చూరు నియోజకవర్గ వైసిపి బాధ్యతలు అప్పగించారు. ఎంఎల్ఎ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో మార్టూరుకు చెందిన వైసిపి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి కాకోలు వెంకటేశ్వర్లు ఎవ్వరూ వూహించని విధంగా తన అనుచరులైన ముస్లిం మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ గన్నవరం బుడే, 3, 4, 13వార్డ్ మెంబర్లు నందూరి ఖాసీం, చందోలు ఖాజావలి, పెన్నుబోయిన భాగ్యలక్ష్మి శ్రీనివాస్, సీనియర్ నేత అట్లూరి బాబురావు, రామిశెట్టి వెంకటేశ్వర్లు, మండలంలోని జొన్నతాళి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్, వైసిపి నాయకులు ఆవుల కోటిరెడ్డి, కొండపల్లి చెంగయ్య, మురారి శ్రీనివాసరావు, ఏలూరి చిన్న యల్లమంద ఇసుకదర్శిలోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



టిడిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



ప్రచారంలో అన్నా రాంబాబు

వివక్ష లేని పాలన జగన్‌తోనే సాధ్యం

ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు

ప్రజాశక్తి - మార్కాపురం

రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు అందించడంలో వివక్ష లేని పాలన సాగించిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని మార్కాపురం వైసిపి అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు పేర్కొన్నారు. పట్టణంలోని 31వ వార్డులో సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హత ఒక్కటే ప్రమాణంగా సంక్షేమ పథకాలు అందించారన్నారు. అభివృద్ధి కూడా జరిగిందన్నారు. మార్కాపురంలో రూ.475 కోట్లతో ప్రభుత్వ మెకడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందన్నారు. వైద్య పరంగా వెనుకబాటు పోగొట్టేందుకు ఇక్కడ మెడికల్ కళాశాలను సిఎం జగన్ మంజూరు చేశారన్నారు. మనందరి ఆరోగ్యం గురించి ఆలోచించిన జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తనతో పాటు ఎంపి అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయనతో పాటు ఎపి ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మీర్జా షంషీర్‌అలీబేగ్, ఎంఎస్ఎంఇ రాష్ట్ర డైరెక్టర్ మేడా బద్రినాథ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, 31వ వార్డు కౌన్సిలర్ షేక్ నాసర్‌వలి, ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సింగరకొండ తిరునాళ్లకు పటిష్ట భద్రత

- ఎన్నికల నిబంధనలు అతిక్రమించకుండా చర్యలు
- 700 మంది పోలీసులతో బందోబస్తు
- ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు
- జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అద్దంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా తీసుకున్న భద్రత ఏర్పాట్ల గురించి సోమవారం ఆయన వివరించారు. అద్దంకి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ళకు సుమారు 2.5 లక్షల నుండి 3 లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి అనుగుణంగా బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు చెందిన సుమారు 700మంది పోలీసులతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రజలకు పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళిక బద్ధంగా తగిన ముందస్తు చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరైనా ఉల్లంఘించిన, ఇతరులను కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, రాజకీయ పార్టీల జెండాలు కానీ, గుర్తులు కానీ ప్రదర్శించిన, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. దేవాలయ ప్రాంగణ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లలో తోపులాటలు లేకుండా పోలీస్ శాఖ సూచించే సూచనలను పాటిస్తూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ల జరిగే విధంగా ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, తిరునాళ్లకు వచ్చే భక్తులకు పార్కింగ్ సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారు. నామ్ హైవే పై ఒంగోలు నుండి అద్దంకి మీదుగా హైదరాబాద్ వైపు వెళ్ళవలసిన వాహనాలను, హైదరాబాదు నుండి అద్దంకి మీదుగా ఒంగోలు వెళ్ళవలసిన వాహనాలను దారి మళ్లించినట్లు తెలిపారు.



భద్రతా ఏర్పాట్లు చేస్తున్న పోలీస్ అధికారులు



ట్రాఫిక్ మళ్లింపు పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

వాహనాల దారి మళ్లింపు వివరాలు

ఒంగోలు వైపు నుండి హైదరాబాదు వైపు వెళ్ళు వాహనాలను మేదరమెట్ల పైలాన్ సెంటర్ వద్ద నుండి ముప్పవరం మీదుగా మార్టూరు, చిలకలూరిపేట, నరసారావుపేట మీదుగా హైదరాబాదుకు దారి మళ్ళించారు. హైదరాబాద్ వైపు నుండి ఒంగోలు వైపు వచ్చే వాహనాలు సంతమాగులూరు అండ్ రోడ్డు నుండి నరసారావుపేట మీదుగా చిలకలూరిపేట, మార్టూరు, మీదుగా ఒంగోలు వైపు దారి మళ్ళించారు. కడప వైపు నుండి విజయవాడ వైపు వెళ్ళు వాహనాలు పొదిలి, చీమకుర్తి, ఒంగోలు మీదుగా విజయవాడ వెళ్ళుటకు దారి మళ్ళించారు.



ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కందుల విగ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ (సూపర్ సిక్స్ పథకాలు) పొదిలి పట్టణంలోని 7, 8 వార్డుల్లో ఇంటింటికి తిరిగి వివరించారు. యువతకు ఉపాధి అవకాశాలు, పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం, ప్రతి ఏటా రైతుకు ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి స్త్రీకి నెలకు రూ.15వందలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను వివరించారు. వైసిపి అరాచకాలు, వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హక్కుల రక్షణకు ఐక్య పోరాటాలు

సిఐటియు జిల్లా కార్యదర్శి తాండవ రంగారావు




క్లాసుల్లో పాల్గొన్న సిఐటియు శ్రేణులు, మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి తాండవ రంగారావు

ప్రజాశక్తి-కనిగిరి

కార్మిక హక్కులను కాపాడుకునేందుకు ఐక్య పోరాటాలకు కార్మికవర్గం సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. సోమవారం కనిగిరిలో సిఐటియు జిల్లా క్లాసులలో శ్రామికవర్గ దోపిడీపై ముఖ్య అతిథిగా మాట్లాడారు. రంగారావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్‌లుగా మార్చి యజమానుల దోపిడీకి తలుపులు బార్లా తెరిచిందన్నారు. ఎయిర్ పోర్టులు, పోర్టులు, బ్యాంకులు, ఎల్ఐసి, బొగ్గు, ఇనుప ఖనిజ వనరులు ప్రకృతి వనరులను కారుచౌకగా కట్టబెడుతూ ఉందన్నారు. అసంఘటిత రంగం కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించలేదన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలపై ధరలు భారాన్ని మోపుతూ జీవనాన్ని దుర్భరంగా మార్చిందన్నారు. మరొక వైపున కుల మతాల పేరుతో ప్రజలను చీల్చి తన పబ్బం గడుపుకునే స్థితికి దిగజారిందన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిసి కేశవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కిందన్నారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం లేదన్నారు. సిపిఎస్ రద్దచేయకుండా అంతకంటే దుర్మార్గమైన జిపిఎస్ తీసుకొచ్చిందన్నారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాలు కాలేదన్నారు. వీటిపై పోరాడుతున్న కార్మిక ఉద్యమాలను నిర్బంధంతో అణచాలని చూడటం దుర్మార్గమన్నారు. ఈ క్లాసులలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, జిల్లా కార్యదర్శి కె మాల్యాద్రి, జిల్లా నాయకులు ఆర్ మాలకొండయ్య, జెవివి జిల్లా నాయకులు జి శ్రీనివాసులు, సిఐటియు, వివిధ రంగాల నాయకులు పద్మ, సుఫల, నరేంద్ర పాల్గొన్నారు.

డాక్టర్ జయరావు సేవలు చిరస్మరణీయం



డాక్టర్ జయరావుకు జోహార్లు అర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

డాక్టర్ దమ్ము జయరావు సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. దివంగత ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ దమ్ము జయరావు తృతీయ వర్ధంతి సభ సోమవారం స్థానిక నారాయణస్వామి కాంప్లెక్స్‌లో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. జయరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తులు మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం కలిగిన డాక్టర్ జయరావు 1967 ప్రాంతంలో సిఎస్ పురం వచ్చి సైకిల్‌పై తిరుగుతూ మండలంలోని మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు సైతం వైద్య సేవలు అందించారని కొనియాడారు. పేద ప్రజల వద్ద ఎటువంటి ఫీజులు తీసుకోకుండానే వైద్యం అందించిన ఆదర్శమూర్తి జయరావు అన్నారు. జయరావు లాగా సామాజిక సేవ చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని వక్తలు కోరారు. సిపిఎం సీనియర్ నాయకుడు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ పి వెంకటనరసయ్య, టిడిపి నాయకులు పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, యుటిఎఫ్ నాయకులు ఎన్ వెంకట్రామయ్య, ఇర్ల కొండయ్య, ఏపీటీఎఫ్ మండల కార్యదర్శి జెఎస్ ఆనంద్‌బాబు, ఐద్వా నాయకురాలు ఉషా రాజ్యలక్ష్మి, కెవిపిఎస్ నాయకులు బి జేసురత్నం, డోల తిరుపతయ్య, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు బాపనయ్యకు నివాళి




గుంటూరు బాపనయ్యకు నివాళి అర్పిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-పిసిపల్లి

పేదల పెన్నిధి, కష్టజీవుల ఆశాజ్యోతి, బడుగు, బలహీన వర్గాల నాయకులు గుంటూరు బాపనయ్య వర్ధంతి సందర్భంగా పెదచెర్లోపల్లి మండలం కోదండ రామపురంలో ఆయన చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి బడుగు జనార్దన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా జిల్లా మోపిదేవి మండలం నాగాయతిప్పలోని ఒక నిరుపేద దళిత వ్యవసాయ కార్మిక కుటుంబంలో 1919లో సోమమ్మ రామస్వామి దంపతులకు బాపనయ్య జన్మించారన్నారు. ఎర్రజెండా పట్టి ప్రతివానికి భూమి సాధించడంలో నాటి కమ్యూనిస్టు పార్టీలు చేసిన కృషిలో బాపనయ్య పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే గాను, ఒకసారి ఎమ్మెల్సీగాను పనిచేసిన బాపనయ్య పదవికే వన్నె తెచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగి చిన్నమాలకొండయ్య, ఎర్రగుంట్ల బాలయ్య, పెద్దబాలయ్య, లక్ష్మమ్మతోపాటు స్థానిక వ్యవసాయ కూలీలు, పేదలు పాల్గొన్నారు.

కోడ్ అమలులో అధికారుల నిర్లక్ష్యం



ఓ ఇంటికి అతికించి వున్న జగన్ స్టిక్కర్



టీడీపీ స్టిక్కర్‌తో జనసేన ఆఫీసు పక్కన పార్క్ చేసి వున్న కారు

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ఎన్నికల కోడ్ అమలు చేయడంలో మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు తదితరులు ఏవీ ఉండకూడదని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. అయితే మండల కేంద్రమైన సిఎస్ పురంలో వాల్‌పోస్టర్లు, స్టిక్కర్లను మొక్కుబడిగా తొలగించి వదిలేశారు. పామూరు రోడ్డులో పెద్దమ్మ గుడి ఆర్చి వద్ద, రాచూరి పెద్దమ్మ తల్లి ఆలయం సమీపంలో వున్న మినీ వాటర్ ట్యాంక్‌లకు ఉన్న వైసీపీ వాల్ పోస్టర్లను మొక్కుబడిగా చించేసి వదిలేశారు. వడ్డెపాలెం పాఠశాలకు సమీపంలో వున్న ఓ ఇంటి ముందు భాగంలో వున్న జగన్ స్టిక్కర్‌ను తొలగించలేదు. టీడీపీ స్టిక్కర్ అంటించిన ఓ కారు మూడు రోజులుగా జనసేన పార్టీ కార్యాలయానికి పక్కనే పార్క్ చేసి ఉన్నా అధికారులకు కన్పించకపోవడం గమనార్హం.

గ్రీన్ అంబాసిడర్లకు గౌరవ వేతనం ఇవ్వరా?

ప్రజాశక్తి-కొమరోలు: కొమరోలు మండలంలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గ్రామాల్లో చెత్త సేకరించే తమకు గౌరవ వేతనాలు ఇవ్వడం లేదని గ్రీన్ అంబాసిడర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలై నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు తమకు గౌరవ వేతనాలు ఇవ్వకపోవడంలోని ఆంతర్యమేమిటని వారు ప్రశ్నిస్తున్నారు. గౌరవ వేతనాలు అడిగిన గ్రీన్ అంబాసిడర్లను తొలగిస్తామని గ్రామ సర్పంచులు అంటున్నారని వారు వాపోతున్నారు. ఏకంగా 30 నెలలుగా గౌరవ వేతనాలు అందించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సమస్య పరిష్కరించాలని కోరారు.


ఘంటసాల విగ్రహాన్ని అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి-చీరాల: చీరాలలో ఘంటసాల విగ్రహ అభివృద్ధి పనులకు సహకరించాలని ఊరూరా జన విజ్ఞానం, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి, చీరాల సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు గాదె హరిహరరావు సంయుక్తంగా పిలుపునిచ్చారు. సోమవారం చీరాలలోని ఘంటసాల గృహం వద్ద జరిగిన చీరాల ఘంటసాల విగ్రహ అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆ కమిటీ కార్యదర్శి హరిహరరావు అధ్యక్ష వహించి మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న గ్రహానికి మెట్లు, గ్రానైట్, టైల్స్ ఇతర పనుల కోసం హోలీ పండగ రోజైన సోమవారం శ్రీకారం చుట్టామన్నారు. చీరాల పరిసర మండలాలైన చీరాల వేటపాలెం, కారంచేడు, పర్చూరు, ఇంకొల్లు, చినగంజాం, నాగులుప్పలపాడు, మార్టూరు మండలాల్లో ఘంటసాల చైతన్య వేదిక మండల శాఖలను అనుసంధానించి ప్రజల్లో కళాకారుల్లో ఘంటసాల సాంస్కృతిక చైతన్యాన్ని నిర్మిస్తామని కోట వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఎన్నికల అనంతరం 2024 జూన్ నెలలో ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక 13వ జాతీయ మహాసభలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో జరగనున్న నేపథ్యంలో నాటికి చీరాలలో ఘంటసాల విగ్రహాన్ని అభివృద్ధి చేసేందుకు, చీరాల పరిసర మండలాలలో ప్రజలు సహకరించాలని వెంకటేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎస్ యల్లమందరెడ్డి, వేణుగోపాల్, మేడా ప్రసాదు, నేరెళ్ల పరాంకుశ గుప్తా, జి మారుతి కుమార్, ఎస్ భాస్కరరావు, పి శ్రీనివాసరావు, పల్లెల వెంకటేశ్వర్లు, మనోహర లోహియా పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆదాయం రూ.1.39 లక్షలు

ప్రజాశక్తి-సిఎస్ పురం

మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం ఆదాయం రూ.1,39,805 వచ్చినట్లు ఆలయ ఇఓ జి నరసింహబాబు తెలిపారు. టికెట్ల అమ్మకం ద్వారా రూ.52,260, లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.32,615, అన్నదానానికి రూ.54,930 వచ్చినట్లు ఆయన తెలిపారు.



బాలినేనితో కుందురు నాగార్జునరెడ్డి

బాలినేనిని కలిసిన కుందురు

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సోమవారం మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని ఒంగోలులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు రాజకీయ అంశాలపై వారు చర్చించారు. ఆయన వెంట మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి ఉన్నారు.



ఎడ్ల బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న కల్పనారెడ్డి

ఉత్సాహంగా ఎడ్ల పోటీలు

ప్రజాశక్తి-కొమరోలు

ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తిమ్మారెడ్డిపల్లె గ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలను మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సతీమణి కల్పనారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆమె వెంట జడ్పిటిసి, చింతలపల్లె సర్పంచ్ జనార్దన్‌నాయుడు, అల్లీ నగరం సర్పంచ్ బంగారు రత్నాలు, బంగారు విశ్వరూపం వైస్ ఎంపీపీ మౌలాలి, ఎంపీటీసీలు తిరుపతిరాజు, జాజమ్ వెంకటరమణ, వైసిపి నాయకులు చెదుల్ల రమణా రెడ్డి, గోల్కొండ నాయబ్ రసూల్, బ్రదర్స్ ఇతర వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



వైసీపీలో చేరుతున్న కార్యకర్తలు

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం పెద్దదోర్నాల మండలం రామచంద్రకోట సర్పంచ్ వెంకిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి పలువురు నాయకులు వైసీపీలో చేరారు. చిన్నగుడిపాడు నుంచి సైతం కొందరు చేరారు. వారందరికీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ఓటు వేసి తిరిగి ముఖ్యమంత్రిగా జగనన్నను చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెన్నా కాశిరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, వెన్నా కాశీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు పోలింగ్ కేంద్రాలు మార్పు

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలో రెండు ఎయిడెడ్ పాఠశాలలు మూతపడటంతో అందులో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాలను మార్చినట్లు తహశీల్దారు మల్లికార్జుననాయుడు తెలిపారు. నల్లగుంట్ల గ్రామంలోని ఎయిడెడ్ పాఠశాలలో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెడ్డిచర్లలోని ఆర్‌సిఎం ఎయిడెడ్ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఆనందబాబు

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - వేమూరు

అమృతలూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు షేక్ నాగూర్ మీరా షరీఫ్ తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. ఆమే కుటుంబాన్ని మాజీమంత్రి, వేమూరు టిడిపి అభ్యర్థి నక్కా ఆనందబాబు సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. నాగూర్ మేరా షరీఫ్ పార్టీలో క్రియాశీలక వ్యక్తిగా పనిచేస్తూ ఉంటారని, ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. ఆయన వెంట అమర్తలూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దాతలు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

గొల్లపాలెం యువత ఆధ్వర్యంలో మండలంలోని గొల్లపాలెం బస్సు షెల్టర్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని మంచి నీళ్ళు, మజ్జిగ పంపిణీ చేశారు. 90రోజులపాటు చలివేంద్రం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల గ్రామ పెద్దలు యువతను అభినందించారు.



పది పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ఎన్నికల ప్రచార ధ్వనితో ఏకాగ్రత కోల్పోతున్న విద్యార్థులు

ప్రజాశక్తి - బాపట్ల


పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో రాజకీయ పక్షాల ప్రచార (పబ్లిక్ అనౌన్స్ మెంట్ సిస్టం) ధ్వనితో పదోతరగతి విద్యార్థులు ఏకాగ్రత కోల్పోతున్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ఎంత మేరకు సౌండుతో ప్రచార వాహనాలు సంచరించాలనే నిర్దిష్టమైన నిబంధన లేకపోవడంతో రాజకీయ ప్రచార వాహనాల మైకుల ధ్వనితో విద్యార్థులు బెంబేలెత్తుతున్నారు. ఎన్నికల ప్రచార వాహనాలకు అనుమతులు ఇచ్చే క్రమంలో పరిమిత ధ్వనితో ప్రచారం చేసుకునే విధంగా అనుమతులు ఇవ్వాల్సిన ఆవశ్యకతను సంబంధిత శాఖ గుర్తించాలి. అసలే 10పరీక్షల పేపర్ కఠినంగా ఉండడంతోపాటు ఎన్నికల ప్రచారాల ధ్వని దెబ్బకు విద్యార్థులు చికాకుకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోనైనా రాజకీయ పార్టీల ప్రచారానికి సంబంధించి లౌడ్ స్పీకర్ల సౌండ్ (ధ్వని) తగ్గించాలని కోరుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో లౌడ్ స్పీకర్లను అనుమతులను నియంత్రించి పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల సమస్యను పరిష్కరించాల్సి ఆవశ్యకతను గుర్తించాలి. ఎంతో కీలకమైన పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా వ్రాసే విధంగా విద్యార్థులకు మానసిక ప్రశాంతత లోపించకుండా ధ్వని కాలుష్యాన్ని నివారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేదల సంక్షేమానికి కృషి

ఎమ్మెల్యే కోన రఘుపతి, ఎంపీ నందిగం సురేష్

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమైందని బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అన్నారు. ఎంఎల్ఎ కోన రఘుపతితో కలిసి మండలంలోని మూలపాలెంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో ఆంగ్ల విద్యకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి దూర దృష్టిని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కోన రఘుపతి మాట్లాడుతూ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకోవాలని కోరారు. పట్టణంలో జరిగిన అభివృద్ధితో పాటు నిర్మాణ దశలో ఉన్న వైద్య కళాశాల పూర్తయ్యేందుకు తిరిగి తమను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో తిరిగి జగన్ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి బొలిమేర, కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ హరిబాబు, వడ్డీముక్కల డేవిడ్, చేజర్ల నారాయణరెడ్డి, కర్లపాలెం ఎంపీపీ యారం వనజ, బాపట్ల జడ్పిటిసి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచార కరపత్రాన్ని అందిస్తున్న ఎంఎల్ఎ, ఎంపీ

కుటుంబ సమేత ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

బాపట్లలో వైసిపి గెలుపే లక్ష్యంగా కోన కుటుంబ సభ్యులు నియోజకవర్గ స్థాయిలో ఎన్నికల ప్రచార రంగంలోకి దిగారు. బాపట్లలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ కుటుంబ సభ్యులు సోమవారం ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టారు. కోన కుటుంబ సభ్యులు, సినీ తారలతో ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. పిట్టలవానిపాలెం మండలంలో కోన తనయుడు నిఖిల్, కర్లపాలెం మండలంలో ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్, బాపట్లలో కోనా సతీమణి రమాదేవి తమ వంతు ప్రచార పాత్ర పోషించడానికి సిద్ధమైయ్యారు. బాపట్ల జిల్లా సాధన, గతంలో బాపట్ల, ఇప్పటి బాపట్లకు జరిగిన అబివృద్ధిని ప్రత్యేక ప్రచారాస్త్రంగా ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. చేసిన, చేయబోతున్న అబివృద్ధి ఎలా ఉంటుందనే అంశాన్ని ప్రజలకు తెలియజేయడానికి ప్రచార రధాలను సిద్ధం చేశారు. పిట్టలవానిపాలెం మండలంలో ఇటీవల రెండున్నరేళ్ళ నూతన ఎంపీపీ రామరాజు తన సమర్ధతతో నాయకులందరిని ఒక తాటిపైకి తీసుకువస్తున్నట్లు సమాచారం.

వైభవంగా శింగరకొండ తిరునాళ్ల

ప్రజాశక్తి - అద్దంకి

పవిత్ర పుణ్యక్షేత్రంగా పేరు గాంచిన సింగరకొండ క్షేత్రంలో కొలువైన క్షేత్రాదిపతి శ్రీ లక్ష్మి నృసింహస్వామి, క్షేత్రపాలకుడు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వార్ల 69వ వార్షిక తిరునాళ్ళ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ ప్రత్యేక అధికారి తిమ్మనాయుడు, కార్య నిర్వహణ అధికారి టి సుభద్ర పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనారాయణ, పూజారులు, ఋత్విక్కుల ఆధ్వర్యంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి సుప్రభాత సేవ, బిందె తీర్థం, ప్రాతః కాలార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో భక్తులకు నిర్విరామంగా మంగళవారం 1.00 గంట వరకు నిర్విరామంగా దర్శనం కల్పించారు. ఆలయ ప్రాంగణంలో భజనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అత్యంత వైభవంగా స్వామి వారి రథోత్సవం సింగరకొండ పుంవీధుల్లో ఊరేగించారు. ఈ రథోత్సవంలో వాహన దాతలు నల్లూరి వెంకటరావు ధర్మపత్ని భానుమతి, ఉభయ దాతలు ఎన్ విజయ భాస్కరరెడ్డి ధర్మపత్ని శ్రీదేవి భక్తులు వేలాదిగా తిలకించారు. క్షేత్రాధిపతి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ నర్రావుల కొండలు, ఆలయ ఈఓ కోటిరెడ్డి పర్యవేక్షణలో ఆలయ పూజారుల ఆధ్వర్యంలో లోక కల్యాణం కొరకు స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించి, ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగ కుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలోని కాకతీయ అన్నదాన సత్రం, శ్రీ రామ జీవనం సంఘం అన్నదాన సత్రం, నాయుడు సత్రం, వేమారెడ్డి సత్రం, అన్ని సామాజిక వర్గాల అన్నదాన సత్రాల్లో మధ్యాహ్నం అన్నదానం చేశారు. భక్తులు ఏర్పాటు చేసిన ఒకే ఒక్క విద్యుత్ ప్రభపై పాట కచ్చేరి నిర్వహించారు. తిరుణాల మహోత్సవంకు భారీ సంఖ్యలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. వైసిపి చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్, అద్దంకి వైసీపీ అభ్యర్థి పానెం చిన్న హనిమిరెడ్డి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

మసీదుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - బాపట్ల

నియోజకవర్గంలో ముస్లిం ప్రార్థన మందిరాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని విజయ లక్ష్మీపురం అక్సా మసీదులో సోమవారం జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తమను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఎన్నికల అనంతరం తక్షణమే మసీదుల అభివృద్ధికి పాటుపడతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు అల్లా బక్షీ, కార్యదర్శి ఖయ్యూం, ఉపాధ్యక్షులు షేక్ కరిముల్లా, సంయుక్త కార్యదర్శి షరీఫ్, షేక్ హనీఫ్, సయ్యద్ అమీర్, మాజీ కౌన్సిలరు నాగరాజు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో నరేంద్రవర్మ

కేరళ తరహాలో చేపల వేట

ప్రజాశక్తి - బాపట్ల

కేరళ తరహాలో బాపట్ల మండలం గుడిపూడి సమీపంలో ఈస్టు తుంగభద్ర డ్రెయిన్ దోనెలపై సామూహికంగా చేపలవేట చేస్తున్నారు. చేపల వేట తీరు చూపరులను ఆకట్టుకుంది. కాలువలో ఒక్కసారిగా పదుల సంఖ్యలో మత్యకారులు చేపలు పట్టడం చూసేవాళ్లకు ప్రత్యేకంగా కనిపించింది.



సామూహికంగా చేపల వేట చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందజేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అధికార వైసీపీ నాయకులు, రెవెన్యూ అధికారుల భూ కబ్జాకి కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన చేనేత బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.కోటి నష్ట పరిహారం ఇవ్వాలని ఎపీ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం సత్యనారాయణ, డి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన పాలెం సుబ్బారావుకు తన పూర్వీకుల నుండి సంక్రమించిన మూడెకరాల 10 సెంట్లు భూమిని విక్రయించి ఉన్న అప్పులు తీర్చుకునేందుకు సిద్ధపడ్డాడు. ఈ క్రమంలో రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి రికార్డులు సరిచూచుకోగా అప్పటికే రెవెన్యూ అధికారులు, స్థానిక వైసీపీ నాయకులు కలసి తన పూర్వీకుల నుండి సంక్రమించిన భూమిని మరో వ్యక్తి అయిన కట్ట శ్రావణి పేరున ఆన్లైన్ ద్వారా నమోదు చేసి ఉండటాన్ని గుర్తించాడు. తన భూమిని తన పేరున మార్చాలని అప్పటి నుండి తనకున్న ఆధారాలతో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నాయకులు సుబ్బారావును పట్టించుకోక పోగా తనను బెదిరించినట్లు తాను సూసైడ్ నోటులో వ్రాసుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో ఎంతకీ తన భూమి తనకు దక్కే పరిస్థితి లేదని ఆందోళనకు గురైన సుబ్బారావు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కడప, రేణిగుంటల మధ్య నూతనంగా నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారి ప్రక్కన సుబ్బారావు భూమి ఉండటంతో అధికార పార్టీ నాయకులు కన్ను పడినట్లు తెలుస్తుందని సత్యనారాయణ ఆరోపించారు. సుబ్బారావు ఆత్మహత్య సమాచారం తెలుసుకున్న తన భార్య పద్మావతి, కుమార్తె వినయ కూడా తన ఇంట్లోనే ఆత్మహత్యకు గురై కుటుంబం మొత్తం బలవర్మాణానికి పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి పాలనల్లో చేనేత కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ఉన్న ఉపాధి కూడా దూరం కాగా అక్కడక్కడ కొంతమంది కొన్ని ఆస్తులను కూడా అధికార పార్టీ నాయకులు భూకబ్జాలకు పాల్పడుతూ కార్మికులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. సుబ్బారావు కుటుంబం మృతికి కారకులైన రెవిన్యూ అధికారులు, అధికార పార్టీ నాయకులపై కేసులు నమోదు చేసి బాధిత కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వేగంగా భవన నిర్మాణ పనులు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక ఆర్టిసి బస్టాండులో బేబీ ఫీడింగ్ రూం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇంకొల్లుకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త పాలేరు రామకృష్ణ తన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం రూ.లక్ష అంచనాలతో బేబీ ఫీడింగ్ రూం నిర్మించేందుకు నడుంకట్టారు. ఆర్టీసీ అధికారుల ఆదేశాల మేరకు గదిని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. గదిలో నలుగురు పిల్లలతో పాటు, తల్లులు కూడా కూర్చునే విధంగా నిర్మాణం చేపడుతున్నారు. గదిలో సీలింగ్ ఫ్యాను, మంచినీటి సౌకర్యం, కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేస్తున్నట్లు రామకృష్ణ తెలిపారు. నిర్మాణం పూర్తయితే బాలింతలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు.



నిర్మాణంపూర్తి కావస్తున్న బేబీ ఫీడింగ్ రూమ్

తాగునీటి కోసం ప్రజల ఇక్కట్లు

• చిన్న సమస్య తీరిస్తే తీరనున్న కష్టాలు • కాలయాపన చేస్తున్న పంచాయతీ అధికారులు • చెప్పి చెప్పి అలసిపోయిన ప్రజలు

ప్రజాశక్తి - శింగరాయకొండ

చిన్న సమస్య పరిష్కారం చేస్తే అక్కడ ప్రతి ఇంటికి త్రాగునీరు అందుతుంది. ఆ సమస్య పరిష్కారం చేయడానికి పంచాయతీ అధికారుల అలసత్వం కారణంగా అక్కడ తాగడానికి నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్న సంఘటన శింగరాయకొండ నడిబొడ్డులోనే జరుగుతుంది. పంచాయతీలోని కందుకూరు రోడ్డు నుంచి సోమరాజుపల్లి రోడ్డు మేదర సంఘం, ప్రశాంతి థియేటర్, శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆర్చి వరకు ఇంటింటికి కుళాయిలు ఉన్నప్పటికీ ఆ కులాయిల్లో చుక్క నీరు లేక అవస్థలు పడుతున్నారు. కేవలం రూ.లక్ష నుంచి రూ.2లక్షలలోపు ఖర్చు పెడితే అక్కడ ఉన్న కుటుంబాలకు త్రాగునీరు ఇచ్చే అవకాశం ఉంది. కానీ పంచాయతీ అధికారులు పంచాయతీ తీర్మానం చేసుకొని పనులు చేస్తామని చేతులెత్తేశారు. సమస్యలు పరిష్కారం చేస్తామని అటు ఆర్డబ్ల్యూఎస్, మండల పరిషత్ అధికారులు చెవితో విని వదిలేశారు. ఇప్పుడు జనం ఆ కాలనీలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ పక్క ఎండలు విపరీతంగా మొదలు కావడంతో త్రాగడానికి బిందెనీరు లేక, కుళాయిలు ఉన్న నీరు రాక రోడ్డు దాటిపోయి మరి నీటి కోసం పబ్లిక్ కులాయి వద్ద చేతులు కట్టుకొని నడపాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. ఈ విషయం శింగరాయకొండ పంచాయతీలోని 4వార్డ్ సభ్యులు పడిదపు రవికుమార్ పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నపించినప్పటికీ ఫలితంలేదు. ప్రతి నెల పనులు చేస్తామని సర్దుకుంటూ పోతున్నారు. ఆ కాలనీలో త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని మహిళలు బోరున విలపిస్తున్నారు. అయినా పంచాయతీ అధికారులు ఒక పైపు వేసి వాళ్ళు బిగిస్తే మరో రెండు పైపులతో నీరు ఆ లైనుకు మళ్ళిస్తే అక్కడ రోజు మార్చి రోజు రామతీర్థం నీరు పుష్కలంగా తాగుతారు. కానీ గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీటికి ఎన్నికల కోడ్ కీ సంబంధం ఉందని తప్పించుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. త్రాగునీటి కోసం గత కొన్ని సంవత్సరాలుగా అధికారులకు ఫిర్యాదులు చేస్తూనే ఉన్న ఆ కాలనీవాసులు చిన్న సమస్యను కూడా పరిష్కారం చేయలేకపోతున్నారని కాలనీవాసులు దుమ్మెత్తి పోస్తున్నారు. గ్రామపంచాయతీ నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ త్రాగునీటి సమస్య పరిష్కారం చేయడంలో అధికారులు పూర్తిస్థాయిలో నిర్లక్ష్యంగా ఉన్నారని, దానివల్లనే చిన్న సమస్యను పరిష్కారం చేస్తే ప్రతిరోజు త్రాగునీరు వస్తాయని కాలనీ వాసులు చెబుతున్నారు.


కుళాయి వద్ద నీరు పట్టుకుంటున్న ప్రజలు

నీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం : శేషమ్మ

గత కొన్ని సంవత్సరాలుగా త్రాగునీటికి ఎప్పుడు ఇబ్బందులు పడలేదని ప్రస్తుతం త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శేషమ్మ అనే మహిళా వాపోయింది. పైపులైను నిర్మాణం చేసి ఇంటింటికి కులాయి ఇచ్చిన కూడా నీరు రాలేదని, అధికారులు తక్షణం నీరిచ్చి ఆదుకోవాలని చెప్తుంది. త్రాగునీటి కోసం రోడ్డు దాటి వెళ్లి పబ్లిక్ కులాయి వద్ద పట్టుకొని వస్తున్నామని, అవి పూర్తిస్థాయిలో చాలటం లేదని, మా ఇల్లవద్దె కులాయిలకు నీళ్లు ఇవ్వాలని కోరారు.

త్రాగునీటికి ప్రజల ఇబ్బందులు గమనించాలి : రవికుమార్

గ్రామ పంచాయతీలోని నాలుగో వార్డు పరిధిలో ఉన్న సోమరాజుపల్లి రోడ్డు, మేదర సంఘం, ప్రశాంతి థియేటర్ నుంచి నరసింహస్వామి ఆర్చి వరకు ఉన్న ప్రాంతాల్లో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు గమనించాలని వార్డు సభ్యులు పడిదపు రవి కుమార్ కోరారు. గతంలో పంచాయతీ తీర్మానాలైనప్పటికీ అధికారులు వాటిని అమలు చేయకుండా, ప్రజల ఇబ్బందులు గమనించకుండా ఉన్నారని అన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కారం చేయకపోతే బిందెలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రజలు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతుంటే అధికారులు ఎన్నికల కోడ్ చెప్పి తప్పించుకోవటం బాధాకరమని దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి త్రాగునీరు ఇచ్చేలా చూడాలని కోరారు.

ఎన్నికల కోడ్‌లో తాగునీళ్లు కుదరవు : కార్యదర్శి

ప్రస్తుతం ఎన్నికల కోడ్ కారణంగా ప్రజలకు త్రాగుణం ఇవ్వడం కుదరదని పంచాయతీ కార్యదర్శి జె రామ కోటయ్య అన్నారు. అక్కడ ఉన్న ఇబ్బందులు నిజమేనని అయితే కోడ్ కారణంగా త్రాగు నీరూ ఇవ్వాలేమని చేతులెత్తేశారు.

ధరలు లేక... అప్పులు తీరక..

- పడిపోయిన మిర్చి ధర
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

గత నవంబర్ నెలలో మిర్చి ధర క్వింటా రూ.23వేలు పలికింది. 15రోజుల క్రితం వరకు మిర్చి ఎర్ర బంగారమే. క్వింటా రూ.20వేలు వరకు పలికింది. ఇప్పుడు ఏమైందో ఏమో ఒక్కసారిగా రూ.17వేలు నుంచి రూ.19వేలు వరకు నాణ్యతను బట్టి కొనుగోలు చేస్తున్నారు. ఇలాగైతే పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. సీజన్ ప్రారంభంలో మిర్చి ధర క్వింటా రూ.23వేలు దాటి పలికింది. ఈ ధర చూసి అమానిగుడిపాడుకు చెందిన వెంకటేశ్వర్లు అనే రైతు 20క్వింటాళ్ల మిర్చిని గుంటూరు మార్కెట్‌కు తీసుకువెళ్లారు. తీరా అక్కడికి తీసుకెళ్లిన తర్వాత క్వింటా రూ.19వేలు మాత్రమే పలికింది. నివ్వెరపోయిన రైతు పంటను వెనక్కి తీసుకొస్తే రవాణా చార్జీలు కూడా దండుగని భావించి ఆ ధరకే అమ్ముకున్నారు. వ్యాపారులు మార్కెట్‌లో కొనుగోలు సమయంలో అనేక అభ్యంతరాలు పెడుతున్నారు. సుదూర ప్రాంతం నుంచి వచ్చారు. ఎలాగైన పంటను అమ్ముకుంటారనే భావనతో ధరను ఇష్టం వచ్చినట్లు తగ్గిస్తున్నట్లు వాపోతున్నారు. పది క్వింటాళ్ళ మిరప కాయలు కోస్తే అందులో ఆరు క్వింటాళ్ళ తాలు (తెల్లకాయలు) వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. వాటిని రూ.8వేల నుంచి రూ.9వేలకు మించి కొనుగోలు చేయడం లేదని రైతులు అంటున్నారు.


తెల్లకాయలు ఏరుతున్న కూలీలు

దిగజారిన మిర్చి ధరలు

లాభాలు బాగా వస్తాయని ఎక్కువ మంది రైతులు మిర్చిని సాగు చేశారు. పంటను కోసం కల్లాల్లో ఆరబెట్టారు. ప్రస్తుతం ధర పడిపోయింది. క్వింటా రూ.17వేలు నుంచి రూ.19వేలు పలుకుతుంది. గతంలో వ్యాపారులు రైతుల ఇళ్లకు వచ్చి మిర్చి కొనుగోలు చేసేవారు. ఇప్పుడు రైతులే వారి వద్దకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. కారణం ఏమిటో తెలియదు. కానీ 15రోజుల వ్యవధిలో మిర్చి ధర విపరీతంగా పడిపోయింది.

మిర్చి ధరలు పెరిగినట్లే పెరిగి

సీజన్ ప్రారంభం నుంచి మిర్చి ధర ఆశలు రేకెత్తిస్తోంది.

నియోజకవర్గంలో ఈ ఏడాది మిరప సాగు ఇలా

మండలం	విస్తీర్ణం (ఎకరాల్లో)
యర్రగొండపాలెం	6,952
పుల్లలచెరువు	6820
త్రిపురాంతకం	5792
దోర్నాల	5625
పెద్దారవీడు	5315

గతేడాది జులై నెలలో క్వింటా రూ.17వేలు పలికిన ధర రానురానూ పెరిగాయి. నవంబర్, డిసెంబర్‌లో రూ.23వేలు వరకు చేరింది. ఆ సమయంలో పంట రైతుల చేతికి రాలేదు. సంక్రాంతి తర్వాత రైతులు మిర్చి కోతలు ప్రారంభించారు. రైతు చేతికి పంట వచ్చేసరికి ధరలు పతనం అయ్యాయి. క్వింటాకు రూ.5వేలు వరకు తగ్గింది. దీంతో రైతులు నివ్వెరపోతున్నారు.

మిర్చి రైతు ఆశలపై నీళ్లు

ఐదు ఎకరాల్లో మిర్చిని సాగు చేశా. ధర తగ్గడంతో నష్టాలబాట పడుతున్నా. పంట చేతికొచ్చి కాయలు అమ్ముకునే తరుణంలో ధర పతనమైంది. రైతుల ఆశలకు నీళ్లు చల్లినట్లు ఉంది. కోత కూలీ రోజుకు రూ.400 ఇచ్చి కోయించాము. ప్రస్తుతం ధరలు ఆందోళన కలిగించింది.


పాశం వెంకట నారాయణ, మిర్చి రైతు, కుందంపల్లి


కల్లంలో ఆరబోసిన మిర్చి

శీతల గిడ్డంగుల్లో దాచుకోక తప్పదు

మూడు ఎకరాల్లో మిర్చిని సాగు చేశా. పంట ధర పతనం కావడంతో మిరపకాయలను ప్రస్తుతం ఉన్న ధరకు అమ్ముకుంటే పెట్టుబడులు కూడా తీరవు. కాబట్టి సరుకును గుంటూరులోని శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసుకుంటా. ఇంతటి నష్టాలను గతంలో ఎన్నడూ చేడలేదు.


దుగ్గినేని ఓం నారాయణ, మిర్చి రైతు, వాదంపల్లి

ఆశలు అడియాశలయ్యాయి

మిరప ధర రూ.18వేలకు పడిపో వడంతో మాటలు రావడం లేదు. ఈ ఏడాది అప్పులన్నీ తీరి బయట పడతామనుకున్నాం. కానీ పంట చేతికొచ్చే సరికి ధర పడిపోయింది. ధర బాగుందని పెట్టుబడులు ఎక్కువగా పెట్టాం. ఏటా ఎకరాకు రూ.1.50లక్షలు పెట్టుబడి అయితే ఈ ఏడాది రూ.2లక్షలకు చేరింది. ఏం చేయాలో అర్థం కావడం లేదు.


జినుకూటి రాజీవ్ గాంధీ, మిర్చి రైతు, నాయుడుపాలెం


వైసిపిలో చేరిన వారితో ఎమ్మెల్యే అన్నా రాంబాబు

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - మార్కాపురం

పట్టణంలోని 15వ వార్డులో నివాసం ఉంటున్న టీడీపీకి చెందిన 47 కుటుంబాల వాళ్ల మార్కాపురం వైసిపీ అభ్యర్థి, గిద్దలూరు ఎంఎల్ఏ అన్నా రాంబాబు సమక్షంలో వైసీపీలో చేరారు. పట్టణంలోని 12వ వార్డు విద్యా నగర్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన సమక్షంలో పలువురు టీడీపీని వీడి వైసిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికీ ఎమ్మెల్యే రాంబాబు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మార్కాపురం నుండి పోటీ చేస్తున్న వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి బాస్కర్ రెడ్డిని గెలిచేలా అహర్నిశలు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో 15వ వార్డుకు చెందిన కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న కె రామిరెడ్డి

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - పర్చూరు

అంకిరెడ్డిపాలెం వాస్తవ్యులు, ఒంగోలు జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ కారుముడి రామిరెడ్డి హెూళీ పండుగ సందర్భంగా ఇడుపులపాడు, నూతలపాడులోని ఆసరా, ఆశ్రయ వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు దుప్పట్లు, పండ్లు అందచేశారు. కార్యక్రమంలో రామిరెడ్డి సతీమణి పద్మ, కుమార్తె కుమారి శాంతి, నిర్వాహకులు పాల్గొన్నారు, భవనం శ్రీనివాసరెడ్డి, జయలక్ష్మి, సాయి దాతలుకు ధన్యవాదాలు తెలిపారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న రామచంద్రారెడ్డి

రామచంద్రారెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి - మార్కాపురం

పట్టణంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాల్లో అంకిత భావంతో పనిచేస్తున్న వారిలో కె రామచంద్రారెడ్డి ల్యాబ్ టెక్నిషియన్‌గా సేవలు అందిస్తున్నారు. వైద్యశాలకు వచ్చే రోగులతో మమేకం అవుతూ సేవలు అందించడం ఆయన ప్రత్యేకత. రోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకుని పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ఆయన చేస్తున్న సహాయానికి వైద్యశాలకు వచ్చే రోగులు తమకు ఆప్తునిగా భావిస్తారు. అలా సేవలు అందించడంలో అందరి మన్ననటు పొందారు. ప్రపంచ టిబి డే సందర్భంగా ఉత్తమ ల్యాబ్ టెక్నిషియన్‌గా ఉన్నతాధికారులు గుర్తించారు. ఈ మేరకు ఒంగోలులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో జిల్లా క్షయ, ఎయిడ్స్ లెప్రసి ఆఫీసర్ డాక్టర్ సురేష్‌కుమార్ చేతుల మీదుగా ఉత్తమ సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుకున్న ఆయనను వైద్యశాల సిబ్బంది అభినందించారు.

ఎన్ఆర్ఐ 'నల్లూరి'కి అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని కెవిపాలెంకు చెందిన ప్రవాస భారతీయుడు, నల్లూరి పౌండేషన్ అధినేత నల్లూరి వెంకటశేషయ్య సోమవారం తమ స్వగ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు వెంకట శేషయ్యను కలిసి అభినందనలు తెలిపారు. నల్లూరి పౌండేషన్ ఆధ్వర్యంలో గత పదేళ్లుగా జిల్లాలో, మండలంలో పలు విద్య, వైద్య, సామాజికసేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. కెవిపాలెంను దత్తత తీసుకొని గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేస్తున్నారు. వి సొంత నిధులతో చెరువుల అభివృద్ధి,మరుగుదొడ్ల ఏర్పాటు లాంటి వనరులు కల్పించారు. కరోనా కాలంలో ఖర్చుకు వెనకాడకుండా కోట్లాది రూపాయల ఖర్చుతో జిల్లాలోనే కాకుండా, మండలంలో పేద, దళిత, గిరిజన కుటుంబాలకు వేలాది టన్నుల బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో ఆరేళ్ల తరువాత కెవిపాలెం వచ్చిన నల్లూరి వెంకటశేషయ్యను, నల్లూరి సుబ్బారావు,మాజీ సర్పంచి నల్లూరి వెంకటసుబ్బయ్యను పలువురు కలిసి గజమాలలతో సత్కరించారు. అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో టిడిపి జిల్లా నాయకులు కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధరరావు, సూరంపల్లి హనుమంతరావు, ముప్పూరి చలమయ్య,మన్నం ప్రసాదు,పాలడుగు వెంకట నారాయణ, యడ్లపల్లి రామబ్రహ్మం ,షేక్ అబ్‌సాలేహా, గొల్లపూడి కోటేశ్వరరావు, గోరంట్ల చెన్నయ్య, పరాల శ్రీను, పిరాము, ఏలూరి శ్రీను, కొండయ్య, జి.శివపార్వతి, యడ్లపల్లి సురేష్, అమానుల్లా, మోమిన్, సురేష్, వెంకాయమ్మ,ఆశీర్వాదం ,పచ్చాకు కార్మికులు తదితరులు ఉన్నారు.



నల్లూరి వెంకటశేషయ్యను సత్కరిస్తున్న నాయకులు

సిపిఎం నేత వల్లభనేనికి ఘన నివాళి

ప్రజాశక్తి - కొల్లూరు

ఆముదాలలంక గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు, విశ్రాంతి వైద్యుడు డాక్టర్ వల్లభనేని కష్ణమూర్తి అంత్యక్రియలు విజయవాడలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మతదేహంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కష్ణమూర్తి ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ఆయన కుమారుడు నివాసంలో ఆదివారం తుది శ్వాస విడిచినట్లు తెలిపారు. కష్ణమూర్తి సిపిఎం సిద్ధాంతాలకు లోబడి పనిచేశారన్నారు. తన ఇంటికి వెళ్లిన పార్టీ నాయకులు, కార్యకర్తలను కుటుంబ సభ్యుల కన్నా మిన్నగా చూసే వారని తెలిపారు. పార్టీ అగ్ర నేతలైన కొరటాల సత్యనారాయణ, మోటూరి హనుమంతరావు, గుంటూరు బాపనయ్య తదితర నాయకులతో కృష్ణమూర్తికి మంచి సంబంధాలు ఉండేవన్నారు. వారి స్ఫూర్తితో సిపిఎం వైపు ఆకర్షితులై లంక గ్రామాల్లో పార్టీ నిర్మాణం కోసం కీలకపాత్ర వహించారన్నారు. సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ జువ్వలపాలెం నివాస స్థలాల పంపిణీ, రావిలంక భూముల పోరాటాల్లో కృష్ణమూర్తి కీలక పాత్ర పోషించారన్నారు. పోరాట కమిటీలో సభ్యుడుగా ఉన్నారన్నారు. భట్టిప్రోలు లంక గ్రామాల్లో తదితర ప్రాంతాల్లో వైద్యుడిగా మంచి గుర్తింపు పొందారన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.రఘు, వ్యాపారవేత్త వేములపల్లి రవికిరణ్, సిపిఎం నాయకులు టి.కష్ణ మోహన్, వేములపల్లి వెంకటరామయ్య, బి.అగస్టీన్, పి.మనోజ్ కుమార్, బి. సుబ్బారావు, జి.నాగరాజు, ఎం. నాగేశ్వరరావు, బలరామయ్య ఉన్నారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, తదితరులు



నివాళులర్పిస్తున్న నాయకులు

నిస్వార్థ ప్రజానేత బాపనయ్య

వ్యవసాయకార్మిక సంఘం సీనియర్ నేత జాలా అంజయ్య

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మూడుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేసిన గుంటూరు బాపనయ్య నిస్వార్ధ ప్రజా నాయకుడని వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు జాలా అంజయ్య తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రజా నాయకుడు గుంటూరు బాపనయ్య 46వ వర్ధంతి సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాలా అంజయ్య మాట్లాడుతూ ఆనాడు సమాజంలో కొనసాగుతున్న అమానుషమైన అంటరాని తనం, అవమానాలు బాపనయ్యను పోరాట యోధుడుగా మలిచాయన్నారు. అప్పటికే ప్రజా నాయకుడిగా ఉన్న మాకినేని బసవ పున్నయ్య స్ఫూర్తితో ఉద్యమాలలోకి వచ్చిన బాపనయ్య వ్యవసాయ కార్మిక ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి ఆ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయ్యారన్నారు. అత్యంత పేద కుటుంబంలో పుట్టిన బాపనయ్య ఆ పేదల జీవితాలు మార్పు కోసం, సమాజంలో అంటరానితనం అవమానాలు, దోపిడీ, దౌర్జన్యాలు నిర్మూలన కోసం చివరి కంటూ పోరాడారన్నారు. చల్లపల్లి జమీందార్ ఆధీనంలోని 17వేల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేయాలని జరిగిన పోరాటంలో అనేక సందర్భాల్లో అరెస్టులు, జైల్లు, లాఠీఛార్జీలకు బాపనయ్య గురయ్యారన్నారు. ఆ భూములు పేదలకు సాధించి పెట్టే వరకూ ఆయన ఆ పోరాటం వీడలేదన్నారు. కష్ణానది పరివాహక లంకల ప్రాంతంలో పేదలు సాగు చేసుకుంటున్న వేలాది ఎకరాల భూములను చల్లపల్లి జమీందారు అక్రమంగా కాజేసేవారని, వరదలు వచ్చిన సందర్భంలో పేదల పంటలు కొట్టుకుపోతే వాటిని ఆక్రమించే వారన్నారు. ఆ సందర్భంలో పేదల తరపున నిలబడి పోరాడిన యోధుడు బాపనయ్య అని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ బాపనయ్య ప్రజా ప్రతినిధిగా పలు దఫాలు ఎన్నికైనా తనకంటూ ఏమి సంపాదించుకోలేదన్నారు. నిత్యం ప్రజల కోసమే ఆయన పరితపించారన్నారు. జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలతోపాటు, కూలి రేట్లు పెంచాలని, భూములు పంచాలని పోరాటం చేశారన్నారు. చట్టసభలలో తనకొచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని కష్టజీవుల కోసం కొన్ని చట్టాలు సాధించే ప్రయత్నం చేశారన్నారు. భూ సంస్కరణల చట్టం, మిగులు భూములు పంపిణీ, పాలేర్లు, జీతగాళ్లకు రక్షణ, జమీందారీ విధానం రద్దు వంటి అనేక చట్టాల రూపకల్పనలో ఆయన ముఖ్య పాత్ర పోషించారన్నారు. ఆ చట్టాలన్నిటిని నేటి పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, అమరుల త్యాగాలను స్మరించుకొని వారు సాధించిన హక్కులు చట్టాలను కాపాడటమే నేడు బాపనయ్యకు ఇచ్చే నివాళని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. రఘురాం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు సిహెచ్.వినోద్, కెఎఫ్. బాబు, సంఘాల నాయకులు ఎస్‌డి.షమ్మి, ఎ.బ్రహ్మయ్య, జి.రవికుమార్ పాల్గొన్నారు.

వరికూటి కోటమ్మకు మంత్రి నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

వైసిపి కొండపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి, ప్రస్తుత వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు, డాక్టర్ వరికూటి అమృ పాణిల మాతృమూర్తి వరికూటి కోటమ్మ ప్రథమ వర్ధంతి కారుమంచి గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంంలో మంత్రి సురేష్ పాల్గొని కోటమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతంర ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి సురేష్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరికూటి అశోక్ బాబు, అమతపాణి, అశోక్ బాబు సతీమణి లక్ష్మీ, వైసిపి మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, వైసిపి నాయకులు ఉప్పలపాటి సుబ్బరాజు, ఆనం సత్యనారాయణ రెడ్డి, చక్కా రాజేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

నియంతృత్వ శక్తులను ఓడించి ..

ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

బహుజన పార్టీల జెఎసి రాష్ట్ర కన్వీనర్ నాగేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రానున్న ఎన్నికలలో నియంతృత్వ శక్తులను ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని బహుజన పార్టీల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జైభీమ్ నాగేశ్వరరావు తెలిపారు. ఒంగోలు ప్రెస్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి, బిజెపి జనసేన పొత్తు ప్రజా వ్యతిరేకమన్నారు. ప్రజలను బానిసలుగా చేసేందుకు నియంతత్వ శక్తులు, మతోన్మాద శక్తులతో పొత్తు కుదుర్చుకోవడం చంద్ర బాబు, తన కొడుకు అరెస్టు కాకుండా ఉండేందుకు కుదుర్చుకున్న పిరికిపంద ఒప్పందమని ప్రకటించారు. 2019లో మోడీని ప్రజా వ్యతిరేక వ్యక్తి అని చెప్పి, అతన్ని దేశం నుంచి వెలి వేయాలని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు మోడీని విశ్వ గురువని ప్రకటించడం పిరికిపంద చర్య కాదా అని ఆయన ప్రశ్నించారు. కేజ్రీవాల్, షోరైన్‌ను అరెస్ట్ చేశారని, ఈడీ, సిబిఐ, ఎన్ఐఎ, ఇన్‌కం టాక్స్, డిఆర్ఐ లాంటి నిఘా సంస్థల ద్వారా బెదిరించి ప్రతిపక్ష నాయకులను లొంగదీసు కుంటున్నారన్నారు. ఇండిపెండెంట్ లేబర్ పార్టీ నాయకులు దాసరి సుందరం మాట్లా డుతూ జగన్ ఓ ప్రజా కంటకుడని ప్రజాస్వామిక విలువలు లేని నేర ప్రవత్తి కలిగిన వ్యక్తి అని తెలిపారు. ప్రజలు ఓటు వేసేటప్పుడు ల్ సత్తార్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, బిజెపి పొత్తుని ప్రజలు వ్యతిరేకించాలన్నారు. బహుజన పార్టీల జేఏసీ ఒంగోలు, సంతనూతలపాడు, కొండపి, కనిగిరి, యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాల్లో, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలోనూ పోటీ చేస్తుందని ఆయన ప్రకటించారు.



మాట్లాడుతున్న జైభీమ్ నాగేశ్వరరావు